



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






•సంపుటి : 4 •సంచిక : 178 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శనివారం 27 జులై 2024 •పేజీలు : 11 •వెల : 6/-


# మధ్యలో గోడ.. వాహనదారులకు తప్పని సిగపాట్లు



-సగం సగం నిర్మించారు..మధ్యలో వదిలేస్తారా?

-ప్రమాదాలకు నిలయంగా మారిన చటన్ పల్లి రైల్వే గేట్ రోడ్డు

-నిర్మాణం మరమత్తులు పూర్తి చేయాలని వాహనదారులు విజ్ఞప్తి.

8

# ఆగస్టులోనే పంచాయతీ ఎన్నికలు..!

## రిజర్వేషన్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం..!!



**అక్షరవిజేత హైదరాబాద్ :** తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు మరి కొద్దిరోజుల్లోనే నగారా మోగనుంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసి, ఆగస్టు నెల చివరి వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే ఐదేండ్ల క్రితం ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు సమాచారం.

ఈ రోజు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావస్తున్నందున రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లలే కొనసాగించాలని, ఆగష్టు నెలలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సమావేశంలో మంత్రి సీతక్కతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి వారం రోజుల క్రితం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని అధికారులకు సీఎం సూచించారు. గత పంచాయతీ ఎన్నికల్లో అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును రేవంత్‌కు అధికారులు వివరించారు.

ఇప్పటికే కులగణనకు ఆమోదం తెలిపినందున, దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళితే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటారని అధికారులను సీఎం ప్రశ్నించారు. కర్ణాటకలో 2015లో, బీహార్‌లో 2023లో కుల

8

### వికలాంగుల సంక్షేమానికి

# బడ్జెట్లో మొండి చెయ్యి

-షాద్ నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట బడ్జెట్ పత్రాలను దగ్ధం చేస్తూ నిరసన

-రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో,ఫరూక్ నగర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంకు ప్రవేశపెట్టిన 2,91,159 కోట్ల బడ్జెట్లో వికలాంగుల సంక్షేమం కోసం ఎలాంటి నిధులు కేటాయించలేదని, బడ్జెట్ ను సవరించి 5శాతం నిధులు కేటాయించాలని, నిధులు కేటాయించక పోవడన్ని నిరసిస్తూ షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట దివ్యంగుల ఆద్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి జెఎస్పి పార్టీ నాయకులు మర్ల ఆంజనేయులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... దివ్యాంగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. 6 గ్యారంటీలలో 6000 పింఛన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి అందలం ఎక్కాక దాని పెన్షన్ల పెంపు ఊసు ఎత్తడమే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో 137 అంశాలను అసెంబ్లీలో మాట్లాడారు. ఎక్కడ కూడా వికలాంగుల సంక్షేమం కోసం ప్రస్తావించలేదు.12.02శాతం ఉన్న వికలాంగుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ఎటువంటిదో అర్థం అవుతుంది. పంచాయతీ రాజ్, గ్రామీణఅభివృద్ధి శాఖకు 29816 కోట్లు కేటాయించారు. ఈ కేటాయింపులతో ఆసరా పెన్షన్స్ పెంపు ఎట్లా సాధ్యం.వికలాంగుల పెన్షన్ 6000లకు, ఇతర పెన్షన్ 4000 లకు పెంచేందుకు ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు. వికలాంగుల రుణాలు, సహాయ పరికరాలు, స్కాలర్ షిప్స్ వంటి వాటికి నిధులు ఎందుకు కేటాయించడం లేదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అభయ హస్తం 6 హామీలలో చేయూతకు నిధులు ఎందుకు కేటాయించలేదు. ఆదాయాన్ని తగ్గించుకునేందుకు సంస్కరణలు అమలు చేస్తామని ఆర్థిక మంత్రి చెప్పడం అంటే సంక్షేమ పథకాలను రద్దు చేయాలనే కుట్ర దాగి ఉంది. ప్రజా పంపిణి వ్యవస్థకు 3836 కోట్లు కేటాయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చేగురు శేఖర్ గౌడ్ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహిళ నాయకులు అబ్బే సంతోష, కుసుమ, మనీలా, మల్లేష్, నర్సింలు, బాల్రాజ్, ఆంజనేయులు, ఎండి మస్కుద్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను వృక్షాలు చేసే బాధ్యత అందరిది







**అక్షరవిజేత, నారాయణఖేడ్:** ఎమ్మెల్యే డాక్టర్ పేట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ జులై 26 ప్రభ న్యూస్ ఖేడ్ నియోజకవర్గంలో వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు.నారాయణ ఖేడ్ నియోజకవర్గంలోని ట్రైబల్ వెల్ఫేర్ పాటశాలల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వన మోఅహెూత్సవం కార్యక్రమంలో కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు. పిల్లలతో కలిసి మొక్కలను పాఠశాల ప్రాంగణంలో నాటడం జరిగింది.ఆనతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన పెద్దల ఒక మాట చెప్పారు వృక్షో రక్షతి రక్షతః అని ...మనం వృక్షాలని కపడుకుంటే ఆ వృక్షాలు మనల్ని కపడతాయి అని ..మొన్నటి ఎండ కాలంలో మనం చూసాం ఎంత వేడి అయిందో మళ్ళీ అలాంటి సంఘటన మళ్ళీ రాకూడదు అంటే మనం ఎంత వీలైతే అన్ని చెట్లని నాటలి మిరే రేపటి తరం కాబట్టి మీ పైనే బాధ్యత ఉందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్ ,వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ , నాయకులు రమేష్ చౌహన్ , ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి , కౌన్సిలర్లు వివేకా నంద, హన్మాండ్లు , రాజేష్ , సద్దాం ,నర్సింలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవ సందర్బంగా ఖేడ్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంకి భారీ స్పందన

**అక్షరవిజేత,నారాయణఖేడ్ :** విర జవానుల కోసం రక్తదానం చేయడం అభినందనయంఅని సిఐ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. దేశం కోసం అసువులు బాసిన మన వీర జవానుల యాదిలో దేశ సరిహద్దులో మన కోసం పోరాటం చేసే సైనికుల స్పూర్తితో 50 మంది రక్తదాతలు పాల్గొనడం గర్వకారణంగా ఉందన్నారు. సమాజంలో యువత సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భారత దేశం బాగుకోసం ప్రతి వ్యక్తి స్వచ్ఛందంగా కృషి చేయాలి అన్నారు. ఈకార్యక్రమంలో ఖేడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు

8



## మొక్కలు నాటిన అదనపు కలెక్టర్





**అక్షరవిజేత సిద్దిపేట :** దేశ వ్యాప్తంగా మొక్కలు నాటలన్న యూనియన్ బ్యాంక్ వారి పిలుపు మేరకు సిద్దిపేట పట్టణంలోని రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో యూనియన్ రీజనల్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి (అదనపు కలెక్టర్ , రెవెన్యూ) మరియు కమిషనర్ ప్రసన్న రాణి ముఖ్య అతిథులుగా పాల్గొని రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో దాదాపు 500 మొక్కలను నాటడం జరిగింది. మొక్కలను నాటడం కాదు అవి పెరిగి ఫలాలు అందించే వరకు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగమై పచ్చదనం పెంపుకు ముందుకు రావడం పట్ల వారిని అభినంచటం జరిగింది. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఈద వికాస్,రాఘవ డిప్యూటీ రీజనల్ మేనేజర్,రాజ లింగం డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా పి హెచ్ కె ఫౌండేషన్





**అక్షరవిజేత సిద్దిపేట :** పొన్నాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మహేష్ వల్ల నానమ్మ 3 రోజుల కిందట చనిపోయిన విషయం తెలుసుకున్న పీహెచ్ కే ఫౌండేషన్ వారు మహేష్ ఇంటికి వెళ్లి మనో ధైర్యన్నీ నిప్పి తగిన ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్య క్రమంలో పూజల గోపికృష్ణ,మంద పాండు, కలీమ్ ఉద్దీన్,సాంబమూర్తి, వంశీ, శ్రావణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ



**అక్షరవిజేత,కంగ్టి :** మండల కేంద్రంలో శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ మారుతి రెడ్డి రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సోసైటీలో ఎరువులు అందుబాటులో ఉంచిందన్నారు. రైతులకు సరిపడ యూరియా డిఎపి అందుబాటులో ఉందని, రైతులందరికీ అందించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. పంపిణీ కార్యక్రమంలో రైతులు , పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్గిల్ విజయ దివాస్ ర్యాలీలో పాల్గొన్న అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి




**అక్షరవిజేత సిద్దిపేట :** కార్గిల్ విజయ దివాస్ ర్యాలీలో పాల్గొన్న అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ కార్గిల్ విజయ్ దివాస్ 25వ వార్షికోత్సవం పురస్కరించుకుని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలతో కలిసి సిద్దిపేట పట్టణం బిజెఆర్ చౌరస్తా నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు విద్యార్థినీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. మరియు జులై 26 1999 భారతదేశ సైన్యం పాకిస్తాన్ సైన్యంపై వీరోచితంగా పోరాడి విజయం సాధించిన దానిని గుర్తుగా ఈ దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.

భారత భూభాగంలోకి ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని తిప్పి కొట్టి భారతదేశ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడంలో ఎంతోమంది సైనికులు వీరమరణం పొందారు. భారత్ సైనికులు విజయం సాధించారు. అందువల్ల ప్రతి ఏటా జూలై 26న వారిని స్మరించుకోవడం కోసం కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.

ర్యాలీని విజయవంతం చేసిన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, మరియు పోలీస్ సిబ్బంది ప్రవేట్ స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




# 28వ వార్డులో కమిషనర్ ప్రసన్నరాణి ఫ్రై డే డ్రై కార్యక్రమం



**అక్షరవిజేత సిద్దిపేట :** ఫ్రై డే డ్రై కార్యక్రమంలో భాగంగా స్థానిక పట్టణంలోని 28వ వార్డులో కమిషనర్ ప్రసన్న రాణి వార్డు కౌన్సిలర్ కె.మల్లికార్జున్ తో కలిసి వార్డులో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. మొదటిసారి తమ వార్డుకు వచ్చినందుకు కమిషనర్ ని వార్డు ప్రజలు శాలువాతో సన్మానించారు.

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతీ శుక్రవారం అందరూ డ్రై డే పాటించాలని కమిషనర్ ప్రసన్న రాణి తెలిపారు. వార్డులో పర్యటిస్తూ ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. తద్వారా దోమలను నివారించవచ్చన్నారు. ఇళ్ళ వద్ద డ్రమ్ముల్లో నీరు నిల్వ ఉండడం గమనించిన కమిషనర్ గారు వెంటనే నీటిని తొలగింపచేశారు.

వార్డులో వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో,మురికి కాలువలో దోమ లార్వా నివారణకై మలాతిన్ పిచికారి చేపించారు. వార్డులో పర్యటిస్తున్న సమయంలో ఇళ్ళ ముందు కంకర,గ్రానైట్ రాళ్ళు ఉండటం గమనించి వెంటనే ఇంటి యజమానిని పిలిచి వెంటనే తొలగించాలని ఆదేశించారు.

వార్డులో పర్యటిస్తుండగా పలు సమస్యలను సైతం కమిషనర్ దృష్టికి కౌన్సిలర్ తీసుకురావడం జరిగింది. కింది అంతస్తులో మహిళా సంఘం భవనం మరియు పైన అంతస్తులో ఎస్సీ కమిటీ హాల్ భవనం పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి నిర్మాణ పనులు పూర్తి చేయాలని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వార్డులో పిచ్చి మొక్కలు, చీదు పెరిగిన ఖాళీ స్థలల వారికి నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా చదరవస్థకు చేరిన గృహాలను వెంటనే ఖాళీ చేయాలని సూచించారు.

అంగన్వాడి కేంద్రంలో పిల్లలతో మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయాన్నే ఉడకబెట్టిన గుడ్డు మరియు పాలు అందిస్తున్నారా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ రాగానే పిల్లలంతా గుడ్ మార్నింగ్ అని అనడంతో సిబ్బంది అక్కడున్న ప్రజలు ఒక్కసారిగా సంబరంలో మునిగిపోయారు. అంగన్వాడీలో ఎంతమంది పిల్లలు ఉన్నారు ప్రతిరోజు అంగన్వాడికి వస్తున్నారా అని హాజరు రిజిస్టర్ ని పరిశీలించారు. గర్భంతో ఉన్నవారికి ప్రతిరోజు పాలు, గుడ్లు, బియ్యం, పప్పులు అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లల కోసం వండిన వంటలను పరిశీలించారు. పిల్లలకు ప్రతిరోజు పోషకాహారాలు అందజేస్తేనే తొందరగా ఎదుగుతారు అన్నారు.





వార్డులోని స్టీల్ బ్యాంక్ కేంద్రాన్ని పరిశీలించారు. వాటిలో ఎలాంటి శుభ కార్యక్రమాలు జరిగిన స్టీల్ బ్యాంక్ సద్వినియోగం చేసుకునేలా చూడాలని మెప్మా సిబ్బందికి ఆదేశించారు. బాలసదనం ,శిశు గృహవసతిని పరిశీలించారు. శిశు గృహ వసతిలో సిక్ రూం, సిక్రుమ్ ఉయ్యాల - జంపాల గదిని పరిశీలించారు. ఇప్పటివరకు శిశుగృహవాసతిలో ఎంత మంది పిల్లలు అడ్మిషన్ అయ్యారు అని రిజిస్టర్ తనిఖీ చేశారు.కార్యక్రమంలో కౌన్సిలర్ ఎడ్ల అరవింద్ రెడ్డి , అధికారులు మాధవి (సానిటరీ ఇన్స్పెక్టర్) తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ కు అన్యాయం

## -మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**అక్షరవిజేత బచన్నపేట :** డీసీసీ జనగామ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం, బచన్న పేట మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజు బచ్చన్న పేట మండల కేంద్రంలో కేంద్ర బడ్జెట్ ని నిరసిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బచన్నపేట కాంగ్రెస్ నాయకులు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి మరియు మండల నాయకులు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ అనే పదాన్ని పలకడానికే కేంద్రం ఇష్టపడటం లేదు.పునర్విభజన చట్టం ప్రస్తావిస్తూ ఆంధ్రకి నిధులు కేటాయించింది కానీ తెలంగాణకు ఏ విషయంలోను నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు.తెలంగాణపై మోడీ కక్షపూరిత వైఖరిని తీవ్రంగా ఖండిస్తు నిరసన వ్యక్తం చేశాం.

సోనియా గాంధీ, రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో రేవంత్ రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధిని అభినందించాలి, అలాగే చెప్పినట్టు అమలు చేస్తున్న హామీలను చూసి కూడా విమర్శించడం సరి కాదని అన్నారు. బీజేపీ వారు భేషరత్తుగా క్షమాపణ చెప్పాలి, లేకుంటే పరిస్థుతులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ?ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు,పార్టీ కార్యకర్తలు , మహిళా నాయకురాలు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బిజెపి తల్లాడ మండలం ఉపాధ్యక్షుడిగా సంగీతం సాయిచంద్

## -గ్రామస్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా : సాయిచంద్



**అక్షరవిజేత తల్లాడ :** తల్లాడ మండల పరిధిలోని కలకోడిమ గ్రామానికి చెందిన సంగీతం సాయిచంద్ బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. శుక్రవారం తల్లాడ పట్టణ పరిధిలోని జిఎన్ఆర్ గార్డెన్ నందు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి పార్టీ నాయకుల సమావేశంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉప్పల శారదా పాల్గొని సంగీతం సాయి చందును బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా నియమించారు. అనంతరం ఉప్పల శారదా మాట్లాడుతూ రానున్న రోజులలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రతి ఒక్కరు పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. పార్టీని మరింత అభివృద్ధి పథంగా నడిపించాలని సాయి చందుకు సూచించారు. నూతనంగా ఎంపికైన సాయి చందు మాట్లాడుతూ తనమీద ఉంచిన బాధ్యతను క్రమశిక్షణతో పార్టీ అధిష్టానం మేరకు పనిచేస్తానని, పార్టీకి నాయకత్వానికి అన్నివేళలా తోడ్పాటు అందిస్తానని గ్రామస్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి నిర్వహిస్తానని తెలిపారు. తన మీద నమ్మకంతో ఇంతటి బాధ్యతలు ఉపయోగించిన ఉప్పల శారదకు జిల్లా నాయకులకు మండల నాయకులకు సాయిచంద్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉప్పల శారద, స్వచ్ఛభారత్ నిర్వాహకులు నవీన్, కోటేశ్వరరావు, ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు,జిల్లా కోపరేటివ్ సెల్ కన్వీనర్ బాలాజీ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, ఎంపీటీసీ చల్లా తిరుమల దేవి, మండల ఉపాధ్యక్షులు సంగీతం సాయిచంద్, తమ్మిశెట్టి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, కార్యదర్శి రాయల రమేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి చల్లా నరేష్, ఓ బి సి మండల ప్రధాన కార్యదర్శి నరసింహారావు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో బీజేపీ పట్టణ కార్యవర్గ సమావేశం



**అక్షరవిజేత,చొప్పదండి:** చొప్పదండి పట్టణం లో శుక్రవారం రోజున బిజెపి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ అధ్యక్షతనబిజెపి పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు బిజెపి జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణం లో నెలకొన్న సమస్యలపై రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి వచ్చారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం సుస్థిర పాలన అందిస్తుందని అన్నారు. బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం కృషిచేసిన కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యకర్తలందరూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కష్టపడి పని చేసి ఎన్నికలో అత్యధిక సీట్లు గెలిపించుకోవాలని కోరారు. మీ గెలుపు కోసం మేమందరం మీ వెంటనే ఉంటామని అన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ రాబోయే మున్సిపల్ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంకల్పించి సూచనలు అందించారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారయణ,పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్, గుండేటి శివశంకర్ , మంద శ్రీరామ్, జీట్టా కుమార్,మొర్చ అధ్యక్షులు అనుకరి సాయి కృష్ణ, వడ్లురీ సుధకర్, చల్ల అనుష్,సిరిపురం గంగారాం,అనుమాండ్ల రాజశేఖర్, ఎలిగేటి వికాస్, అనుమడ్ల కొటేష్,రాజు, స్వర్గం కళ్యాణ్ , పవన్, గంగు సంపత్, దండే మహేశ్, బోడిగే శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ బదిలీ




**అక్షరవిజేత సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలో పనిచేస్తున్న ట్రాఫిక్ సీఐ రామకృష్ణను బదిలీ చేస్తూ మల్టీజోన్-1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ట్రాఫిక్ సీఐగా పనిచేస్తున్న రామకృష్ణ సీసీఆర్బీ-సిద్దిపేట కమిషనరేట్ బదిలీ చేశారు. ఐజి కార్యాలయంలో పోస్టింగ్ కోసం చూస్తున్న కే. ప్రవీణ్ కుమార్ సిద్దిపేట ట్రాఫిక్ సీఐగా బదిలీ చేశారు.

# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షుడిగా మోహన్ రెడ్డి

## ప్రధాన కార్యదర్శిగా అశోక్



**అక్షరవిజేత నర్సంపేట :** నర్సంపేటమండలం సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షుడిగా కట్ల మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా నూనె అశోక్ ఉపాధ్యక్షులుగా పుట్ట సురేష్ సహాయ కార్యదర్శిగా మారేపల్లి విజేందర్ ను నర్సంపేట మండల కమిటీగా జిల్లా అధ్యక్షుడు కాటా కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ లోని ఆయా మండలాలలో సమాచార హక్కు చట్టంపై పౌరులకు అవగాహన కల్పించుటకు తమ వంతు బాధ్యతగా ప్రతి మండలంలో కమిటీలు వేసి పౌరుల యొక్క మానవ హక్కులను కాపాడుటకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల అధ్యక్షుడు అమరేందర్ ,ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షుడు శివకూమర్, కార్యదర్శి దార కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు,

## కోదాడ బాలుర ఉన్నత పాఠశాల

# ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీఓ



**అక్షరవిజేత కోదాడ :** కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ను ఆర్డీఓ సిహెచ్ సూర్య నారాయణ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పాఠశాల లో మధ్యాహ్నం భోజనం పరిశీలించారు.విద్యార్థుల,హాజరు, ఉపాధ్యాయుల హాజరు, రికార్డులు రిజిస్టర్ లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. పాఠశాల లో భౌతిక వసతుల కల్పన కు కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పలు సమస్యలను ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం లో ఇంఛార్జి హెచ్.ఎమ్ మారుకోండేయా,ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, బడుగుల సైదులు ఉన్నారు.

## సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించిన ఎస్ఐ శివకుమార్

### -ప్రతి ఒక్కరూ చదువుపై శ్రద్ధ వహించాలి





**అక్షరవిజేత గజ్వేల్ :** తునికి ఖాల్సా జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకో వడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను మరియు మహిళలను ఎవరైనా వేధిస్తే వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట షీ టీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేసి తెలుపాలని సూచించారు. మరియు పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించిన గౌరారం ఎస్ఐ శివకుమార్. గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు -ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్ రాంచంద్రారెడ్డి,ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ఇంచార్జ్ అనిత, ఏఎస్ఐ మధుసూదన్ రావు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ గ్రామంలో ఘనంగా వీడ్కోలు

### - స్వాగత సన్మాన సభ



**అక్షరవిజేత సిద్దిపేట :** ఇటీవల బదిలీలు పదోన్నతుల భాగంగా వెంకటాపూర్ పాఠశాల నుండి చంద్రమౌళి , దయానంద రాజ్, శ్రీశైలం, యాస్మిన్ బేగం నలుగురు బదిలీలు పదోన్నతులపై వెళ్లడం జరిగింది అదే స్థానంలో బదిలీ మరియు పదోన్నతులపై రామరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, నాగేశ్వరరావు , రమేష్ లు రావడం జరిగింది. బదిలీ పదోన్నతులపై వెళ్లిన వారికి మరియు వచ్చిన వారికి శాలువ మేమంటు లతో ఘనంగా సత్కారం చేయడం జరిగింది. గతంలో పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు వెంకట పూర్ పాఠశాల యొక్క విద్యార్థుల గురించి మాట్లాడుతూ విద్య ఒక్కటే మనల్ని ఉన్నత స్థానం నిలబడుతుందని బాగా చదువుకోవాలని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులకు అందజేయడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయుల పై ఉన్నటువంటి ప్రేమ అభిమానాలను నృత్యాల ద్వారా, పాటల ద్వారా, నృత్యాలు ద్వారా తన అభిమానాన్ని చాటుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు ప్రధానోపాధ్యాయులు రామరాజ్ , ఉపాధ్యాయులు , అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భాగ్యశ్రీ , గ్రామ యువత కోటిరెడ్డి, గ్రామ పెద్ద భాస్కర్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తిప్పరేణి కుంటలో పడి గుర్తు తెలియని మహిళ మృతి

**అక్షరవిజేత మహబూబ్ నగర్ జిల్లా :** మహబూబ్ నగర్ జిల్లా మహ్మదాబాద్ మండలం కేంద్రంలోని తిప్పరేణికుంటలో పడి గుర్తుతెలియని మహిళా మృతి చెందింది. శుక్రవారం స్థానికులు విషయాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సదరు మహిళా ఆత్మహత్యకు పాల్పడిందా? మరే కారణంగా అయినా ఉందా? అని స్థానిక ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



### సెంట్రల్ లైటింగ్ పనులు మధ్యలో వదిలేయడంతో

## అధ్వానంగా మారిన పట్టణ రోడ్లు

**-మున్సిపాలిటీ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి నిరసనగా రోడ్డుపై వరి నాట్లు**

**-నిరసన తెలిపిన బిజెపి పట్టణ శాఖ**





**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి పట్టణంలో ప్రధాన సమస్యగా మారిన రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా, రోడ్డు ఇరువైపులా బురద మయం అవ్వడం తో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వరీ నాటు వేసి నిరసన తెలిపారు.

ఈ సంధర్బంగా మాట్లాడుతూ బీజేపి పార్టీ పక్షాన మహ ధర్నా నిర్వహిస్తే కమిషనర్ కాంట్రాక్టర్ తో తు తు మంత్రంగా మోరం పోసి వదిలేశారే తప్ప సమస్యకు పరిష్కారం చూపలేదని ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన ఎన్ని ప్రమాదాలు జరిగినా పలుమార్లు పత్రికలలో ప్రస్తావించినా కూడా పనులపై శ్రద్ధ వహించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజల ఇబ్బందులను పట్టించుకోవడంలేదని వాపోయారు ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులు గుర్తించి రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పుర్తి చేయాలనీ లేని యెడల రానున్న రోజుల్లో మున్సిపాలిటీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారయణ,పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్, గుండేటి శివశంకర్ , మంద శ్రీరామ్, జీట్టా కుమార్,మొర్చ అద్యక్షులు అనుకరి సాయి కృష్ణ, వడ్లురీ సుధకర్, చల్ల అనుష్,సిరిపురం గంగారాం,అనుమాండ్ల రాజశేఖర్, ఎలిగేటి వికాస్, అనుమడ్ల కొటేష్,రాజు, స్వర్గం కళ్యాణ్ , పవన్, గంగు సంపత్, దండే మహేశ్, బోడిగే శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

## సైనికుల త్యాగాలు చిరస్మరణీయం



**-కార్గిల్ యుద్ధ వీరుడు గోపయ్య చారి విగ్రహానికి నివాళులు**

**-కోదాడలో ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్**

**అక్షరవిజేత కోదాడ :** దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల త్యాగాలు చిరస్మరణీయమని ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు, డాక్టర్ గుండా. మధుసూదన్ రావు అన్నారు. శుక్రవారం కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో ప్రధాన రహదారిపై కార్గిల్ యుద్ధంలో పోరాడి అమరుడైన గోపయ్య చారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కుటుంబాలకు దూరంగా ఉంటూ దేశ సరిహద్దుల్లో సైనికులు విధులు నిర్వర్తించడం వల్లే ప్రజలందరూ సంతోషంగా ఉంటున్నారని తెలిపారు.నేటి యువత దేశ సైనికులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశం కోసం వారు చేసిన త్యాగాలను స్మరించారు.. ఈ కార్యక్రమంలో ప్యాట్రన్ గుండపునేని. నాగేశ్వరరావు, పిఆర్వో శేకు.రమేష్, సత్యనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ భారతీ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

**-పేద ఆర్య వైశ్యుడు వంశీకృష్ణ మృతదేహానికి అంత్యక్రియలు**

**-వంశీకృష్ణ మృతి పట్ల సంతాపం తెలిపిన పలువురు పట్టణ ప్రముఖులు**



**అక్షరవిజేత కోదాడ :** కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర పేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన తూములూరి. వంశీకృష్ణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బస్టాండ్ ఏరియాలో కాలం గడుపుతూ ఈరోజు తెల్లవారుజామున మృతి చెందాడు.అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో విషయం తెలుసుకున్న కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గాదం శెట్టి. శ్రీనివాసరావు, ట్రస్ట్ సభ్యులు, వంశీకృష్ణ దూరపు బంధువులు, మిత్రులు, స్థానిక బిజెపి నాయకుల సహకారంతో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి నుండి వైకుంఠ రథంపై తీసుకెళ్లి బాలాజీ నగర్ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.ఉన్నతమైన చదువులు చదివిన వంశీకృష్ణ ఆరోగ్యంగా ఉన్న రోజుల్లో ఎందరో పేదలకు రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలు అందించి నిస్వార్థంగా సేవ చేశారని వారు చేసిన సేవలను పలువురు స్మరించారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి. శ్రీనివాసరావు, కోశాధికారి. ఇరుకుళ్ల.చెన్నకేశవరావు,జాయింట్ సెక్రటరీ యాద. సుధాకర్,బిజెపి సీనియర్ నాయకులు కనగాల. వెంకట రామయ్య,నూనె. సులోచన, కనగాల. నారాయణ, అక్కిరాజు. యశ్వంత్, వంగవీటి. శ్రీనివాసరావు,రాయపూడి.వెంకటనారాయణ, బంధువులు రేపాల.నాగేందర్, తూములూరి.గోపి,కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



**-కోదాడలో ఘనంగా వన మహోత్సవం**

**-మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల**

**అక్షరవిజేత కోదాడ :** భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని. ప్రమీల అన్నారు. శుక్రవారం పట్టణంలోని 3, 5, 6 వార్డుల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని కమిషనర్ రమాదేవి స్థానిక వార్డు కౌన్సిలర్లు కందుల. కోటేశ్వరరావు, చంద్రశేఖర్ లతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణంలో కాలుష్యం తగ్గాలంటే ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని పిలుపునిచ్చారు.వార్డుల్లో మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం సీజనాల్ వ్యాధులు, దోమలు వ్యాప్తి చెందకుండా దోమల మందును పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో డి. ఈ రాజ్యలక్ష్మి ఏ. ఈ. అంజలి శానిటరీ ఇన్ స్పెక్టర్ యాదగిరి, ఈ భవాని, రవీందర్, నాగరాజు ఆశ వర్కర్లు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



# రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలి



**-బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి**

**అక్షర విజేత,చొప్పదండి:** రానున్న స్థానిక గ్రామపంచాయతీ, జెడ్పిటిసి,ఎంపీటీ సి ఎన్నికల్లో బిజెపి పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి మండలంలో బిజెపి సత్తా చాటాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ఆర్న కొండ గ్రామంలోని ఉమామహేశ్వర ఫంక్షన్ హాల్లో శుక్రవారం చొప్పదండి మండలం బిజెపి అధ్యక్షులు మా వురం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన బిజెపి మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి బిజెపి పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ మండలంలో బిజెపి పార్టీ నీ మరింత బలోపేతం చేసి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కొరకై, కార్యకర్తలు అందరూ ఐకమత్యంగా పని చేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గంటల రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు తోట కోటేష్ పటేల్, గొల్ల సునంద గట్టయ్య, మాజీ సర్పంచ్ లు గుంట రవి, ఏలేటి లావణ్య తిరుపతి రెడ్డి, తొట్ల తిరుపతి, బీజేవైఎం మండల అధ్యక్షులు మొగిలి మహేష్, ప్రధాన కార్యదర్శి గంగిడి వెంకటరమణ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీ పద రవి, గోపు మల్లారెడ్డి, తిరుపతి గౌడ్, నరసింహారెడ్డి, రాము, రవి పాల్గొన్నారు.

# వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్



**అక్షరవిజేత సిద్దిపేట :** జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్ శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో కమ్యూనిటీ ప్లాంటేషన్ మరియు మిట్టపల్లి నుండి నంగునూరు మండలం పాలమాకుల వరకు వనమహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమంను పరిశీలించి ప్రభుత్వ లక్ష్యం మేరకు జిల్లాలో నాటవలసిన మొక్కలను నాటాలని, నాటిన మొక్కలకు జియో ట్యాగింగ్ చేసి మొక్కలు చనిపోకుండా జాగ్రత్తగా సంరక్షించాలని ఆదేశించారు.బక్రీ చెప్యాల గ్రామంలో డ్రై డే కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి వర్షం నీరు నిల్వ ఉండడం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజేసి వివిధ వస్తువులలో నిలువ ఉంచిన నీటిని పారవేయించారు. వర్షాలు కురుస్తున్న సమయంలో వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల, నీరు కలుషితమై, గ్రామాల్లో రోడ్ల పైన, ఇంటి పరిసరాల్లో పనికిరాని వాడి పడేసిన వస్తువులలో,గుంటలలో నీరు నిలువ ఉండడంతో దోమలు అభివృద్ధి చెందుతాయని, తద్వారా దోమలు ఇంట్లోకి ప్రవేశించి దోమలు కుట్టడం ద్వారా సంక్రమించే (మలేరియా, డెంగ్యూ, చికెన్ గన్యా, ఫైలేరియా, మెదడువాపు, విష జ్వరాలు సంక్రమించే అవకాశం ఉందని, అదేవిధంగా కలుషితమైన నీరు త్రాగడం వల్ల డయేరియా వాంతులు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

బక్రీచెప్యాల అంగన్వాడి కేంద్రం మరియు ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు విద్యా బోధన మరియు విద్యార్థులకు వసతులు పరిశీలించారు. అంగన్వాడిలో విద్యార్థులకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం మరియు ప్రీ స్కూల్ విద్య గురించి అడిగి తెలుసుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థులు గైర్హాజరు కాకుండా చూడాలని, అంగన్వాడి చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టి ఆహారం అందించాలని, విద్యలో ఓనమాలు నేర్పించాలని అన్నారు.



అంగన్వాడి ఆవరణలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి ఆర్గానిక్ కూరగాయలను, ఆకుకూరలను విద్యార్థుల ఆహారంలో ఉపయోగించాలని అన్నారు.

అనంతరం కొండపాక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని పరిశీలన చేసి ప్రజా పాలన కేంద్రాల ద్వారా పౌరులకు అవసరమైన సేవలను అందించేందుకు సిబ్బంది ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రజాపాలన కేంద్రాల ద్వారా ప్రజలు ఆశించిన సేవలను ఆలస్యం చేయకుండా అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, డిఆర్డిఓ జయదేవ్, డిఎం అండ్ హెచ్ఓ శ్రీనివాస్, డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్, అడిషనల్ డిఆర్డిఓ, మండల పంచాయతీ అధికారి, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# తేజా విద్యాలయలో అంబరాన్ని అంటిన ఒలంపిక్స్ డే వేడుకలు

**-విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి ని పెంపొందించుకోవాలి**







**అక్షరవిజేత కోదాడ :** విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని విశ్రాంత పీడి వేనపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని తేజ విద్యాలయాలో 33వ ఒలంపిక్స్ డే ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఒలంపిక్స్ డే లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు పురుడు పూసుకొనేది పాఠశాలల్లోనే అని దేశానికి వన్నె తెచ్చింది క్రీడాకారులు అని క్రీడల ప్రాధాన్యతను వివరించారు.స్థానిక కౌన్సిలర్ మదార్,విద్యావేత్త పోతుగంటి నాగేశ్వరరావు, భారత క్రీడాకార ప్రాధికార సంస్థ ప్రతినిధి నామా నరసింహారావు క్రీడల్లో విద్యార్థుల భాగ స్వామ్యం ఆవశ్యకత ను వివరించారు. తేజ విద్యాలయం క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత ను అభినందించారు. పాఠశాల మార్గదర్శకులు సోమిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తికి ఈ కార్యక్రమంలో ఎంతో దోహదం చేస్తుందన్నారు.వినూత్న కార్యక్రమాలతో విద్యార్థుల్లో మానసిక శారీరక వికాసం తో పాటు చదువు పట్ల ఆసక్తి కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల 25 దేశాల జెండాలతో నిర్వహించిన ర్యాలీ,5వ తరగతి విద్యార్థులు జాతీయ జెండాలతో నిర్వహించిన పరేడ్ చూపరులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ఆవరణ లో ఏర్పాటు చేసిన లోగో లు క్రీడా శోభ ను పెంచాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమా సోమిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వేణు గోపాల్,వ్యాయమ ఉపాధ్యాయులు సౌజన్య,ఉదయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్య రంగానికి పెద్దపీట

**-ఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అజ్మత్.**

**-కాంగ్రెస్ నాయకులు ఆలకుంట మహేందర్**

**-ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాషాద్.**

**-యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు వహబ్.**



**అక్షరవిజేత సిద్దిపేట :** తెలంగాణ ప్రభుత్వం విద్య శాఖకు 21,292 కోట్లు ప్రవేశ పెట్టిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం రోజు సిద్దిపేట పట్టంలో ప్రభుత్వ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో ఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటానికి విద్యార్థుల చేత పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అజ్మత్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య రంగానికి పెద్ద పీట వేయడం చాలా సంతోషకరం అని అన్నారు.ఆనాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం విద్య రంగాన్ని పూర్తిగా నాశనం పట్టించారని మండిపడ్డారు.ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య శాఖపై సమీక్ష జరిపి మూతబడిన పాఠశాలలను వెంటనే పునప్రారంభం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల ధీటుగా శుక్రవారం రోజు ప్రభుత్వ పాఠశాలల్లో వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారు అని అన్నారు.విద్య వ్యవస్థ ను ముందంజలో ఉంచాలని సంకల్పంతో శుక్రవారం రోజు ప్రభుత్వం ఏర్పడిన 7 నెలల్లోనే 11వేళా డి ఎస్ సి పోస్టులు వేయడం జరిగింది అని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనేదే తెలంగాణ ప్రభుత్వం ధ్యేయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అజమత్ అలీ, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు ప్రతాబ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఉప కార్య నిర్వాహక సమాచార ఇంజనీరు గా భూపాల్ రెడ్డి



అక్షరవిజేత సిద్దిపేట : సమాచార పౌర సంబంధాలశాఖ సిద్దిపేట జిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు డివైఈఐఈ గా నూతనంగా నియమించబడిన భూపాల్ రెడ్డి శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరిని కలిసి పూల బోకే అందించి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రవికుమార్, అసిస్టెంట్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ తిరుపతి నాయక్ జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# కార్గిల్ యుద్ధం విజయోత్సవం

- స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ఆధ్వర్యంలో
-టిసిసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గద్దగూటి ఎట్టయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో
కార్గిల్ విజయ్ దివస్ ర్యాలీ





అక్షరవిజేత మహేశ్వరం : కార్గిల్ యుద్ధం విజయోత్సవం 25 ఏళ్లు సందర్భంగా ర్యాలీ నిర్వహించిన,తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్,ఆధ్వర్యం మేరకు, టీసీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గద్దగూటి ఎట్టయ్య ముదిరాజ్, ఆధ్వర్యంలో, శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ ర్యాలీని మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో శ్రీ అక్షర హై స్కూల్ విద్యార్థులు, మహేశ్వరం పోలీస్ స్టేషన్ పోలీసులు మరియు గ్రామ ప్రజల సమక్షంలో కార్గిల్ విజయ్ దివస్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు . శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ 25 ఏళ్లు సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీలో ముఖ్యఅతిథులుగా మహేశ్వరం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ , మరియు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, ఎంపిటిసి సుదర్శన్ యాదవ్, విచ్చేసి ప్రసంగించారు, 1999 సంవత్సరంలో కార్గిల్ యుద్ధం జరిగి 2024 సంవత్సరానికి 25 ఏళ్లు పూర్తి అయ్యిందని, కార్గిల్ విజయ్ దివస్ సైనిక దళాల అసాధారణ పరాక్రమానికి నిదర్శనమని, నేడు భారత సైనికుల విజయానికి అంకితం చేయబడింది అన్నారు కార్గిల్ యుద్ధం విజయం సైనికుల పరాక్రమానికి దేశ గౌరవానికి చిహ్నమని అన్నారు, దేశ రక్షణ కొరకు ప్రాణాలు అర్పించిన అమరవీరులు, వారి కుటుంబాలకు దేశ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ అక్షర హై స్కూల్ విద్యార్థినిలు ఉపాధ్యాయులు ప్లకార్డులు చేతబట్టి అమరవీరులకు జోహార్లు అని నినాదాలు ఇస్తూ, జాతీయ జెండాలను చేతబట్టి భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా టీసీసీ స్టేట్ కోఆర్డినేటర్ డిల్లీ శివకుమార్ , టీసీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గద్దగూటి ఎట్టయ్య ముదిరాజ్ , టీసీసీ మెంబర్ తాళ్ల నరేందర్ , కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్ , పోతర్ల సుదర్శన్ యాదవ్ , శ్రీ అక్షర హై స్కూల్ కారస్పాండెంట్ కానపురం శ్రీనివాస్ , పేయ్యల భూషణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఘనంగా సాహు మహారాజ్ రిజర్వేషన్స్ డే

అక్షరవిజేత సిద్దిపేట : బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ అధ్యక్షుడు కటికాల ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్లో రిజర్వేషన్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ,భారతదేశ చరిత్రలో దళిత బహుజనులను విముక్తి చేయడానికి సైద్ధాంతికంగా పాలనపరంగా మహాత్మ జ్యోతిబాపూలే, ఛత్రపతి శివాజీల వారసుడిగా కృషి చేసిన మహానీయుడు రాజర్షి ఛత్రపతి సాహుమహారాజ్. 1874లో జన్మించిన యశ్వంతరావు ఘాట్గేనే ఆ తర్వాత కాలంలో సాహు మహారాజ్‌గా ప్రసిద్ధి చెందాడు. ఘాట్గేలు మహారాష్ట్రలో వెనుకబడిన తరగతుల (ఓబీసీ)కి చెంది, వ్యవసాయం చేసుకొని జీవించే కున్బీ కాపు కులం. ఛత్రపతి శివాజీ స్థాపించిన మరాఠ సామ్రాజ్యంలోని కొల్హాపూర్ రాజ్యంలో వారసులు లేకుంటే నాల్గవ శివాజీ భార్య రాణి ఆనందబాయి తన బంధువుల అబ్బాయిని దత్తపుత్రుడిగా స్వీకరించి యశ్వంత్‌రావు ఘాట్గేకి ముద్దుగా 'సాహు' అని పేరు పెట్టుకుంది. మూడేండ్లకే తల్లిని కోల్పోయిన సాహు 1886 మార్చి 20న తండ్రి మరణంతో 11 ఏండ్లకే తల్లిదండ్రులిద్దరూ లేని వాడైనాడు. దీంతో సాహు చిన్నతనమంతా ఆంగ్లేయ అధ్యాపకుల పర్యవేక్షణలో జరిగింది. అందుకే ఆయన ఆధునిక భావాలు పుణికి పుచ్చుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

వెనుకబడిన కులాలకు 50% రిజర్వేషన్లు కల్పించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు కల్పించడానికి 40 సంవత్సరాల క్రితమే ఈ దేశంలో పేదలకు రిజర్వేషన్లు అమలు చేసిన



మహనీయులు సాహు మహారాజ్ సమాన అవకాశాలు కల్పించారు.ఎవరి జనాభా ఎంతో వారికి వాటా అంతా అనే సామాజిక న్యాయ సూత్రాన్ని పాటిస్తూ దేశానికి ఆదర్శపంగా నిలిచారు అని ఆయన తెలియజే.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శులు లింగంపల్లి యాదగిరి, జక్కుల వెంకన్న, డేగల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల మల్లేశం ముదిరాజ్, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ కొండనోళ్ల నరేష్, జిల్లా ఈసీ మెంబర్ ఖాతా మహేష్, సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు రమేష్, గజ్వేల్ అసెంబ్లీ అధ్యక్షుడు కానుగుల రమణాకర్, నవీన్, కనకప్రసాద్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# 250 పడకల హస్పటల్ .మెడికల్ కాలేజీని సందర్శించిన వరంగల్ జిల్లా బిజెపి నాయకులు గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

అక్షరవిజేత నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్ దామర చెరువు దగ్గర నిర్మించిన 250 పడకల హాస్పిటల్ మరియు మెడికల్ కాలేజీని లినేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం ద్వారా 63.33 కోట్లతో విడుదలైన నిధులతో నిర్మించిన హాస్పిటల్ ను పర్యవేక్షించిన బిజెపి నాయకులు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ. .... ఈ ప్రభుత్వ హాస్పిటల్ మరియు మెడికల్ కాలేజీలో రిక్రూట్ మెంట్ పారదర్శకంగా జరగాలని అధికారులతో మాట్లాడి నియోజకవర్గ ప్రజలకు మరియు భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఈ రిక్రూట్ మెంట్ లో స్థానం కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది

నవోదయ అవుట్ సోర్సింగ్ ద్వారా రిక్రూట్ మెంట్ లో అవకతవకలు జరుగుతున్న విషయం తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పారదర్శకంగా జరగాలని కోరడమైనది.వివిధ విభాగాలలో ఖాళీగా వున్న 110 పోస్టులను నర్సంపేటలో స్థానికంగా అర్హత కలిగిన యువతి యువకులను రిక్రూట్ మెంట్ చేసుకోవాలని అధికారులను కోరడమైనది

32 పోస్టులకు రిక్రూట్ మెంట్ ఎలా చేశారు అని అధికారులను నిలదీసి సంబంధిత రిక్రూట్మెంట్ వివరాలు తెలపాలని అన్నారు నర్సంపేట నియోజకవర్గ అర్హత కలిగిన నిరుద్యోగ యువతి యువకులకు ఈ హాస్పిటల్ మరియు మెడికల్ కాలేజీలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రిక్రూట్ మెంట్ విషయంలో ఏజెన్సీ చేసిన అవకతవకలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారీ నిరసన కార్యక్రమం చేస్తామని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు శీలం రాంబాబు గౌడ్ ,2వ వార్డు కౌన్సిలర్లు జుర్రు రాజు యాదవ్ , 17 వ వార్డ్ కౌన్సిలర్ గోల్య నాయక్ ,నర్సంపేట పట్టణ బిజెపి నాయకులు పాల్గొన్నారు..

# సిద్దిపేట ట్రాఫిక్ నూతన ఇన్స్పెక్టర్ సీఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. ప్రవీణ్ కుమార్

అక్షరవిజేత సిద్దిపేట : సిద్దిపేట నూతన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. ప్రవీణ్ కుమార్, శుక్రవారం రోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.ని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో అభినందించి సిద్దిపేట పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ గురించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు, ఆటో డ్రైవర్లకు, మోటార్ సైకిల్ వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించే విధంగా మోటివేట్ చేయాలని తెలిపారు. ఓవర్ స్పీడ్, త్రిబుల్ రైడింగ్ పై ప్రత్యేక నిఘా పెట్టి కేసులు నమోదు చేయాలని సూచించారు. కోమటి చెరువు, ఓల్డ్ బస్టాండ్, న్యూ బస్టాండ్ రంగనాయక సాగర్ ప్రాజెక్టు సిద్దిపేట పట్టణం చుట్టూ ఉన్న బైపాస్ రోడ్ లో తదితర ప్రాంతాలలో బైక్ రేసింగ్ లపై నిఘా ఉంచాలన్నారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని తెలిపారు. సాయంత్రం సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించాలని మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేకంగా



ఉంచాలన్నారు మైనర్ డ్రైవింగ్ చేసే పిల్లలను పట్టుకొని వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ అయిన తర్వాత కేసులు నమోదు చేయాలని సూచించారు. బుల్లెట్ సైలెన్సర్ మార్చిన వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచి కేసులు నమోదు చేయాలని తెలిపారు. సిద్దిపేట పట్టణంలో రద్దీగా ఉండే ప్రదేశాలలో ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణంలో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి వివిధ డిపార్ట్మెంట్ లతో కలసి ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు .

# పాల రైతుల బకాయి బిల్లులు చెల్లించాలి



అక్షరవిజేత కల్వకుర్తి : కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం కల్వకుర్తి చుట్టూ ప్రక్క గ్రామాల పాల రైతులు పెద్ద ఎత్తున శీతలీ కేంద్రం ముందు ఆందోళన చేశారు. అనంతరం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్ రెడ్డి మాట్లాడుతూ 20 గ్రామాల నుంచి వచ్చిన పాల రైతులకు వెంటనే బకాయి బిల్లులు చెల్లించాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ తోట పెట్టుకునేలా రైతులను మోటివేట్ చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి




**అక్షరవిజేత సిద్దిపేట :** ఆయిల్ ఫాం సాగు అత్యంత లాభదాయకమైనది. రైతుల వద్దకు వెళ్లి ఆయిల్ ఫామ్ తోట పెట్టుకునేలా రైతులను మోటివేట్ చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆయిల్ ఫెడ్, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ముందుగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జిల్లాలో ఇప్పటి వరకు 11,373 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగవుతుందని అలాగే 2024-25సంవత్సరానికి గాను 4000ఎకరాల లక్ష్యం పెట్టుకొని ఈ సంవత్సరం 2816ఎకరాలు రిజిస్టేషన్ పూర్తి, 1019ఎకరాల లో అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఆయి 268ఎకరాల్లో మొక్కలు పెట్టడం జరిగిందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు.

ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన 4000ఎకరాల లక్షాన్ని తప్పనిసరిగా పూర్తి చెయ్యాలి. అలాగే ఆయిల్ పాం కర్మాగారం సైతం వచ్చే ఏడాది మార్చి నెల లోపూ పూర్తి అవుతుందని అన్నారు. క్షేత్ర స్థాయులో అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ పాం వల్ల కలిగే లాభాలు తెలుపి ప్రేరణ కల్పించాలి. గ్రామాల్లో అయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలి. రైతులకు ఆయిల్ ఫాం గుర్చి వివరంగా తెలియడం కోసం ఇది వరకు ఆయిల్ ఫాం పంట వేసి లాభాలను ఆర్జించిన రైతులను మరియు ఆయా పంటలను క్షేత్ర స్థాయులో విక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అదికారులకు తెలిపారు.ఆయిల్ పాం సాగులో దశలు రైతులను ఎంపిక చెయ్యడం, డిడి కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే పక్రియను వెంటవెంటనే పూర్తి చెయ్యాలి. మీ మండలాలోని పనిలో వెనకబడిన క్లస్టర్ల ను రోజువారీ పర్యవేక్షణ చేసి ఆయా క్లస్టర్ లలో రైతులతో వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు మీటింగ్ లు పెట్టాలి.పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్ళించాలి. ప్రోగ్రేస్ తక్కువ ఉన్న క్లస్టర్ లలో ఈ సీజన్



పంట పూర్తైన తర్వాత రైతులను గుర్తించాలి.

ఆయుల్ పాం వేసే రైతుల భూముల్లో సమస్యలు ఎదురైతే ఆయా మండల తహసిల్దార్ కి తెలిపి పరిష్కరించుకోవాలి. అలాగే విద్యుత్ సమస్యలు ఎదురైతే విద్యుత్ శాఖ అదికారులకు తెలపాలని సూచించారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ప్రేడ్ కార్పొరేషన్ అధికారులు అందరు సమన్వయంతో 100% పూర్తి లక్ష్యాన్ని చేరేవిధంగా పని చేయ్యాలని అదికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మహేష్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, ఆయిల్ ఫెడ్ కన్సల్టెన్సీ అధికారి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ కి పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు

- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి హర్షం వ్యక్తం చేసిన అంబేద్కర్ సంఘం నాయకులు
- తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, కి భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలిపిన గదె కుమార్



**అక్షరవిజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎస్సీ కార్పొరేషన్ కు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడాన్ని దళితులందరూ హర్షం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఎస్సీ కార్పొరేషన్ కి ఇంత పెద్ద ఎత్తున నిధులు సమకూర్చడాన్ని ఆనంద వ్యక్తం చేశారు సుమారుగా 33,124 వేల కోట్లు ఎస్సీ కార్పొరేషన్ కి నిధులు కేటాయించినందుకు రాష్ట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,కి మరియు ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కకి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం,కి ధన్యవాదాలు తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క సామాజిక వర్గానికి కేటాయింపులలో పెద్దపీట చేయడం జరిగింది అని అంబేద్కర్ సంఘం నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరికొండ జగన్ అందుగుల సత్యనారాయణ కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కుమార్, కొత్తూరు గ్రామ శాఖ అధ్యక్షులు పేరుమల్ల శేఖర్, బొచ్చుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణ నేదునూరు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర సురేష్ పార్టీ సీనియర్ నాయ అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మన స్వేచ్ఛకు కారణమే జవానులు

### బాల కిషన్,ప్రధానోపాధ్యాయులు ఎం పి యు పి ఎస్



**అక్షరవిజేత గజ్వేల్ (మర్కుక్ ) :** లికార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా మర్కుక్ మండలంఅంగడి కిష్టాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వీర జవాన్ లకు వందనం చేస్తూ విద్యార్థులు ఉపాధ్యాయులు క్యాండిల్లతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకిషన్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జూలై 26 న జరుపుకునే కార్గిల్ విజయ్ దివస్ భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన మరపురాని రోజు ఇది 1999 నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ పై భారత సాయుధ దళాల విజయాన్ని గుర్తు చేస్తుంది. అంతే కాకుండా ఈ రోజూ దేశ సార్వభౌమత్వంను కాపాడేందుకు ధైర్యంగా పోరాడిన వీర సైనికులకు అంకితం చేయబడిందని అన్నారు. అనంతరం విద్యార్థులు దేశాన్ని కంటికి రెప్పలా కాపాడి వీర మరణం పొందిన జవానులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిక చిన్ని కృష్ణ తదితులున్నారు.

# కొండపాక మత్స్య శాఖకు రూ.10 లక్షల గ్రాంటు మంజూరు

**అక్షరవిజేత కొండపాక :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిర్వహిస్తున్న కొండపాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీకి పది లక్షల ఈక్విటి గ్రాంటు మంజూరైనట్లు సంస్థ సీఈవో నారదాసు ఈశ్వర్ తెలిపారు. ప్రకృతి పర్యావరణ సంస్థ నిర్వాహణలో ఏర్పాటైన కొండపాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో 500 మంది ముదిరాజ్ మత్స్యకారులతో రూ .లు 10 లక్షల సభ్యత్వ వాటాధనం సేకరించినట్టు పేర్కొన్నాడు. దీనికి అదనంగా మరో రూ 10 లక్షల ఈక్విటీ గ్రాంట్ నిధులు మంజురైనట్లు ఆయన వివరించాడు. కేంద్ర మంత్రిత్వ శాఖ -స్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సార్షియం నేతృత్వంలో ఈ 10 లక్షల నిధిని కేటాయిస్తూ ఆర్డర్ కాపీ ఉత్తర్వుల్లో పేర్కొన్నట్టు ఆయన



తెలిపాడు . ఈ నిధులను మత్స్య సంపద పెంచడమే లక్ష్యంగా వ్యాపార అభివృద్ధి కోసం వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండపాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ పాలకవర్గ ప్రతినిధులకు ,ప్రకృతి పర్యావరణ సంస్థకు రాష్ట్ర మత్స్యశాఖ సంచాలకులు ప్రియాంక , అదనపు సంచాలకులు శంకర్ రాథోడ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రాంటు నిధుల కేటాయింపుతో పాలకవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు సహకరించిన కేంద్ర, రాష్ట్ర మత్స్య శాఖ పాలనా యంత్రాంగానికి, ప్రకృతి పర్యావరణ సంస్థ యాజమాన్య, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు..

# 108 మహేందర్ కు స్టార్ ఈఎంటి

### -కొండపాక 108 సిబ్బందిని వరించిన అవార్డు



**అక్షరవిజేత కొండపాక :** కొండపాక 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ మహేందర్ బైండ్ల కు స్టార్ ఈఎంటి అవార్డును అందుకున్నారు.

తెలంగాణ రాష్టంలోని జివికె ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ 108 ఎమర్జెన్సీ రెస్పాన్స్ సర్వీసుల్లో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా(సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి)నుండి వివిధ సమయాల లో ప్రమాదాలు జరిగినప్పుడు, మరియు వివిధ రకాల ఘటనలలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అవసరమైన అత్యవసర ప్రాథమిక చికిత్సను( గోల్డెన్ హావర్) 108 వాహనంలోనే అందిస్తూ బాధితులను ప్రాణాపాయం నుండి వారి విలువైన ప్రాణాలు కాపాడటంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినారు. అందుకుగాను మరొక్కసారి సిద్దిపేట జిల్లా కొండపాక 108 వాహనంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న మహేందర్ బైండ్ల ( స్టార్ ఈఎంటి) ఉత్తమ మెడికల్ టెక్నీషియన్ అవార్డు కైవసం చేసుకున్నారు.శుక్రవారం మెదక్ జిల్లా 108 కార్యాలయంలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్, సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ అఫ్రోజ్,మరియు ఇంస్ట్రక్టర్ ప్రమోద్ గారి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మహేందర్ మాట్లాడుతూ

ఈ అవార్డు రావటం పట్ల మహేందర్ సంతోషం వ్యక్తపరిచారు. ప్రాణపాయస్థితి లో వున్నా వారిని కాపాడటం లో వున్నా అనుభూతి జీవితంలో మరచిపోలేమని తెలిపారు. ఈ అవార్డు రావటం కోసం నాకు ఎప్పటికప్పుడు నా విధి నిర్వహణలో విలువైన సలహాలు, సూచనలు అందించిన ఇంస్ట్రక్టర్స్ వేంకటేశం, హరిశంకర్ లకు ధన్యవాదములు తెలిపారు.

# కంప్యూటర్ల చోరీ అనుమానాస్పదంగా కనిపిస్తే సమాచారం ఇవ్వండి : ఎస్సై నరేష్

**అక్షరవిజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ స్కూల్లో గత రెండు మూడు రోజులు నుంచి కంప్యూటర్లు దొంగిలిస్తున్నారు, ఎవరైనా వద్దనైనా అనుమానాస్పదంగా కంప్యూటర్ సిపియు ల్యాప్టాప్ లాంటివి కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై నరేష్ తెలిపారు.

మండలంలో దొంగలు తాళం వేసిన ఇళ్లల్లో చోరీలు చేస్తున్నందుకు అప్ర మత్తంగా ఉండాలని ఊర్లకు వెళ్లేటప్పుడు ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు గాని డబ్బులు గానీ జాగ్రత్తగా వెంట తీసుకెళ్లడం,నమ్మకమైన వారి వద్ద భద్రంగా దాచుకోవాలని తెలిపారు.




# కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవ సందర్బంగా ఖేడ్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంకి భారీ స్పందన

**మొదటిపేజీ తరువాయి**

ముజాహెద్ చిస్తీ, సభ్యులు.ఓం ప్రకాష్,కోటారి నర్సింలు.సంతోష్ రావు పాటిల్,యస్, చిరంజీవి,అర్జున్,నాధన్ డ్యాని,సంగమేశ్వర్ పాటిల్,రాజుకుమార్ శ్రీ మహాలక్ష్మి హాస్పిటల్ మేనేజ్మెంట్ మహ్మద్, శేఖర్, విట్టల్, ప్రభుత్వ వైద్యులు శ్రీరంగం, సంగారెడ్డి ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ కౌన్సిలర్ విజయ్,.ఖేడ్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ సిబ్బంది సత్యనారాయణ,జగన్ స్టాఫ్ నర్స్ లత, రాథోడ్, సుధాకర్, దత్తు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య



**అక్షరవిజేత,చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని సంతోష్ నగర్ వీధిలో ఓ వివాహిత తన ఇంట్లో ఉరి వేసుకుని గురువారం ఆత్మహత్య చేసుకుంది స్థానిక చొప్పదండి ఎస్సై అనూష తెలిపిన వివరాల ప్రకారం రాచకొండ మమత వివాహం 2019లో లక్ష్మణ్ అనే వ్యక్తితో వివాహం జరిగింది. దంపతుల మధ్య పిల్లలు పుట్టడం లేదని సంవత్సరం నుండి భర్తతో గొడవలు జరుగుతున్నాయని తెలిపారు ఈ మేరకు తరచుగా మమతను లక్ష్మణ్ వేధించడంతో ఈ నెల 8వ తారీఖున మమత తల్లిదండ్రులు తమ పుట్టింటికి చొప్పదండికి తీసుకొచ్చారు గురువారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మమత ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# మధ్యలో గోడ... వాహనదారులకు తప్పని సిగ పట్లు

**అక్షరవిజేత, షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటాన్ పల్లి వెళ్లే రహదారి నుండి నిత్యం వేలాదిగా వాహన దారులు,ప్రయాణికులు, కాలినడకన వెళ్లేవారు నిత్యం వేల కొద్దీ రాకపోకలు కొనసాగిస్తున్న తరుణంలో గుంతల మయంగా మారినా రోడ్డుతో ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ రోడ్డు నుండి హైదరాబాద్, ప్రధాన బైపాస్ వైపు వెళ్ళడానికి ప్రదానంగా ఉంది.నిత్యం విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, పాఠశాలల బస్సులు,సుదీర్ఘ ప్రాంతాల నుండి షాద్ నగర్ చటాన్ పల్లి తరలివస్తున్న క్రమంలో గుంతల మయంగా మారిన బురద రోడ్డుతో అవస్థలు ఎదుర్కొంటున్నారు.సకాలంలో విధులకు చేరుకోలేక పోతున్నామని తమ గోడును వేలబోసుకుంటున్నారు. భారీ తరహా చిన్న తరహా వాహనాలు ఈ రహదారి గుండా ప్రయాణించే క్రమంలో పాడైపోయి తీవ్రస్థాయిలో నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణం అర్ధాంతరంగా నిలిచి పోవడంతో రోడ్డు భారీ స్థాయిలో గుంతలు ఏర్పడ్డాయని, స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ప్రస్తుతం తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి ప్రయాణ యోగ్యంగా మార్చాలని వాహనదారులు విద్యార్థులు విజ్ఞప్తి చేశారు.

# కార్మికుల సంక్షేమం లేని విస్మరించిన బడ్జెట్..

**-కార్మికుల సంక్షేమాన్ని మర్చిన బట్టి విక్రమార్క**

**-భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కన్వీనర్ అనంతుల సతీష్**



**అక్షరవిజేత కోదాడ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2024-2025 బడ్జెట్ లో కార్మికుల గురించి ఒక్క పైసా కూడా ఖర్చు చేయక పోవడం అన్యాయం అని చేసినా కేటాయి ంపులు పేపర్ వరకు పరిమితం కాకుండా ఖర్చు చేయాలనీ రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు కార్మిక వర్గానికి ఏ మాత్రం ప్రయోజనం కలిగించే అవకాశం లేదన్నారు... కార్మిక సంక్షేమం మరచి పొయ్యారన్నారు... బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో రాష్ట్ర లో ఉన్న హమాలీ కార్మికులకు సంక్షేమ అభివృద్ధి ఊసే ఎత్తక పోవడం అన్యాయం అన్నారు...వైద్య రంగం లో పని చేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికుల కనీస వేతనాలు విషయాన్ని బడ్జెట్ లో చూపక పోవడం పేద వర్గాల కార్మికుల పట్ల ప్రభుత్వ చిత్త శుద్ధి అర్థం అవుతుందన్నారు..జిల్లాకొక ఈ ఎస్ ఐ హాస్పిటల్ నిర్మించాలని , గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతీ నెల వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేసి నేరుగా వారి అకౌంట్ లోకి వెయ్యాలన్నారు..అసంఘిటిత రంగ కార్మికులకు పింఛన్లు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు..

# ఆగస్టులోనే పంచాయతీ ఎన్నికలు..!

**మొదటిపేజీ తరువాయి**

గణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కులగణన చేసినా వివరాలు ఇంకా బయట పెట్టలేదని అధికారులు వివరించారు.

2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కులగణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉన్నదని, దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కులగణన చేపడితే కనీసం అయిదున్నర నెలల సమయం పడుతుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో రిజర్వేషన్ల పెంపు అంశంపై సుదీర్ఘ చర్చ సాగింది. మొత్తానికి ఈ పరిణామాల నేపథ్యంలో గత ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.

# మెగా జాబ్ మేళా నిర్వహించిన ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**-ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి నాయక్**




**అక్షరవిజేత, దేవరకొండ :** స్థానిక ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండలో టీఎస్ కేసి మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ తో కలిసి శుక్రవారం నాడు కళాశాలలో ప్లేస్మెంట్ డ్రైవ్ మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి గారు తెలిపారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ కు హాజరైన అభ్యర్థులకు పరీక్ష నిర్వహించి అనంతరం మౌఖిక పరీక్షలను కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షలను నిర్వహించిన కంపెనీల

1 కేఎల్ గ్రూప్ (అమెజాన్)
2 ఎం పవర్ మెంట్
3 శౌర్య బిజినెస్ సొల్యూషన్స్
4 జీనియస్ కన్సిటెంట్ లిమిటెడ్
5 నవత రోడ్ ట్రాన్స్పోర్ట్
6ఫ్యూచర్ ప్రాఫిట్స్
7 టెక్ మహీంద్రా
8మెడ్ ప్లస్
9 స్పందన , మొదలైన కంపెనీలకు సంబంధించిన అధికారులు పాల్గొని పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను రెండు మూడు రోజుల్లో వెల్లడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ కె . పృథు, డాక్టర్ ఎం ప్రభాకర్, టీఎస్ కేసి మెంటర్ ఆర్. శివకృష్ణ, డాక్టర్ కే రేణుక తదితర అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధికి ఆమడ దూరంలో, ఒకడు వార్డ్

**అక్షరవిజేత,చొప్పదండి:** చొప్పదండిలోని 1వార్డ్ కౌన్సిలర్ కొట్టే అశోక్ గెలిచి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు తోరోమర్ పల్లెలోతట్టెడు మట్టి ఎత్తిపోసి దాఖలాలు లేవు అని వాపోతున్న స్థానిక ప్రజలు.కౌన్సిలర్ కు పలుమార్లు పలు సమస్యలు చెప్పిన చెవు మీద నేను పారినట్టుగా వ్యవహరిస్తు నేను ఎందుకు చేస్తా అనే విధంగా వ్యవహరిస్తున్నాడు. కొన్ని సందర్భాల్లో కొన్ని సమస్యలు చెబుదామని స్థానిక ప్రజలు అనుకున్న కంటికి కానరాడు గెలిచి ఈన్ని రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఒక సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణం త్రాగునీరు సమస్యలను తీర్చినది లేదు. ముఖ్యంగా తోరోమర్ పల్లెకు చెందిన ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారు. సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు పరిశుద్ధ పనులు సరిగా నిర్వహించకపోవడం వలన చిన్నారులు పెద్దవారు అనారోగ్యం బారిన పడుతూ సమస్యలను ఎదుర్కొంటున్నారు అలాగే ఇప్పుడు చిన్నపాటి వర్షానికి కూడా 1 వార్డు వరకు చెందిన తోమార్ పల్లె చిన్నపాటి కుంటలాగా అయిపోయింది చిన్నారులు పెద్దలు వృద్ధులు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతూ. కనీసం ఇక్కడ త్రాగడానికి ఇబ్బంది పడుతున్న పట్టించుకోకుండా కౌన్సిలర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు. చిన్నారులు విద్యార్థులు స్కూలుకు పోవడానికి కూడా ఇబ్బంది పడుతున్న చిన్నారులు విష జ్వరాలతో ఇబ్బందులు రోడ్డుమీద కొద్దిపాటి వర్షానికి చిన్న పని కుంటలాగా మారిపోయింది ఇంతవరకు తట్టెడు మట్టి పోసిన దాఖలను లేవు ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప చేసినది ఏమి లేదు అంటున్న స్థానిక ప్రజలు అందులో విషపూరితమైన క్రిమి కీటకాలతో సహజీవనం గడుపుతున్న ఒకటోవాడు తోమర్ పల్లెకు చెందిన



స్థానిక ప్రజల ఆవేదన పేరుకే కానీ కౌన్సిలర్ చేసింది ఏమీ లేదు అంటున్న స్థానిక ప్రజలు.

# బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో కార్యకర్తలకు దిశానిర్దేశం



**అక్షరవిజేత వడ్డేపల్లి :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం వడ్డేపల్లి మండలంలోని బుడమర్స్ గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి బికే శ్రీను ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తిరుమలేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో సర్పంచ్లు,ఎంపీటీసీ స్థానాలకు పోటీచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.వడ్డేపల్లి మండల అధ్యక్షుడు నరసింహులు మాట్లాడుతూ నిన్న ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదు.ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలు అందులో ప్రతి మహిళలకు 2500 వారికి మాత్రం ఏవిధమైన సహాయం చేయడానికి బడ్జెట్ చూపించలేదు, వృద్ధాప్య పింఛన్లు,రేషన్ కార్డులు వాటి యొక్క జాడనే లేదు,రైతు రుణమాఫీ లక్ష రూపాయల లోపల మాత్రమే చేశారు. రైతులకు జూన్ లో వేయాల్సిన రైతు బంధు ఆగస్టు అయిపోతే కూడా వేయలేదు.కౌలు రైతులకు కూడా రైతు భరోసా అని చెప్పి వారికి ఎలాంటి సహాయం చేయలేదు.గ్యాస్ సబ్సిడీ 500రూపాయలు మహిళలకు సహాయం అందలేదు.గతంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి పరిస్థితి ఒక పార్టీ నుండి గెలిచిన వారిని తమ పార్టీలోకి చేర్చుకోవడమే వీరి యొక్క లక్ష్యం.ప్రజలను గాలి వదిలేసిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి,మండల కార్యదర్సులు రంగస్వామి, రాఘవేంద్ర,శక్తి కేంద్ర ఇన్చార్జి పరశురాముడు,బాలకృష్ణ,మద్దిలేటి,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవెల్లి హెడ్ రెగ్యులేటర్ గేట్లను పరిశీలించిన ఎస్సారెస్పీ డి ఈ కుమార్

**అక్షరవిజేత,చొప్పదండి:** చొప్పదండి మండలంలోని రే వెల్లే ఎస్సారెస్పీ మెయిన్ కాకతీయ రెగ్యులేటర్ వద్ద శుక్రవారం డి ఈ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి గేట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి వర్షాకాలం సీజన్లో ఆషాడ మాసంలో రేవెల్లి హెడ్ రెగ్యులేటర్ వద్ద గేట్లు, జనరేటర్ లకు మైసమ్మ పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా వర్షాకాలం సీజన్లో గేట్లు, జనరేటర్ లను సరిచేసి, గేట్ల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని మైసమ్మ కు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఎస్ ఆర్ ఎస్ పి అధికారులు, లష్కర్ లు పాల్గొన్నారు.



Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com